శ్రీ పర్వత పాద ప్రాంతాన పవిత్ర పిరభూమి అది.

జల జల పారే సెలయేళ్లు. ఆకాశంలో పల్లటీలుకొట్టే వల్లంకి పిట్టలు! పురోగమనానికి సంకేతాలయిన సెలయేళ్ళలో

ఆకృతి దాల్చి నట్లుంది.

గుండ్రాళ్లపై గలగల పారుతోంది నాగు లేరు

స్వేఛ్ఛకు మరోరూపయై విహాయస వీధుల్లో పల్లటీలుకొట్టె వల్లంకి పిట్టలతో శ్రీ పర్వత పాద భూమి జీవ చైతన్యమ

యింది ఆ ప్రాంతమంతా ద్రావిడ

గ[illegible]లయిన నాగజాతికి ఆ వా సా లు

# వసుహోమ

## లల్లాదేవి





ఒక నాగజాతి యువతి నాగులంటి జలక మాడుతోంది వరదలో చిక్కిన కృష్ణ సర్పంలా విహంస్తోందామె నల్లని నేరేడు పండు మిసిమిఛాయలు మిలమిల లాడుతున్న శరీరకాంతి ఆమెది.

సుందర తరమయిన విశాల నయనాంచలాలు! ఎత్తయిన చెక్కిళ్ళు ఒత్తయిన తల వెంట్రుకలు! శారీరక మయిన శక్తి సంపన్నతకు సంకేతంలా ఎగువ మూపురం!!

భుజాలు దృఢతరంగా ఉన్నాయి. ఎత్తయిన వక్షోభాగం ఉన్నతోన్నత మయిన శ్రీ పర్వతగిరి శిఖరాల్లా కనిపిస్తున్నాయి. తొడ కండరాలు ఉక్కు ముక్కల్లా కనిపిస్తున్నాయి. పిక్కలు పెరిల్లున ఆకాశంనించి రాలిపడిన పిడుగుల్లా ఉన్నాయి.

మొరటయిన పాదాలు

యధేచ్ఛగా కావలసినంత సేపు ఈదులాడి ఒడ్డుకువచ్చి రవికాంతిలో కురులార్చుకొని, నారచీరలు కట్టుకుందామె ధృఢమయిన శరీరమే సర్వసంపదల వలెఉన్న ఆమెకు బండపూసలు కాక మిగిలిన అలంకారాలు సుగుణాలు మాత్రమే!

సుగుణాలే అలంకారాలుగా కలిగిన ఆమె నాగజాతి గణనాయకుడయిన ముచివింద నాగుడికూతురు ఏకైక సంతానం కావటం వల్ల యధేచ్ఛగా పెరిగిందామె. ప్రకృతిలో ఒకభాగంగా కన్పించే స్త్రీ మూర్తి.

ఆమెపేరు హోమ!

తపనుడి కిరణాలతో శరీరాన్ని తడి ఆర్చుకొని నారచీరలు ధరించాక దూరం నించి ఒక స్నేహితురాలు పరుగెత్తుకు రావటం చూచిందామె దగ్గరగా వచ్చాక అడిగిందా నవ్వుతూ! పిచ్చిలా పరుగు పరుగు?" పిచ్చలి నవ్వుతూ నిలిచిఉన్న వసుహోమను చిరుకోపంతో చూచింది.

"ఈ వార్తలన్ని విన్నతరువాత నీకింకా నవ్వుఎలా వస్తోంది?" అని అడిగింది. వార్త ఏమిటే? నీకు నచ్చే నాగ యువకుడెవరయినా తారసపడినా డా? అని నవ్వుతూనే కోడిగం చేసింది వసు హోమ.

అవేమి కాదుకాని నేనుచెప్పేది జాగ్రత్తగా విను జాతవేదుడనే ఆర్య రాజొకడు ఉత్తరాపధంనించి దక్షిణాపధం మీదికి ఎత్తివచ్చి నాడంట గౌతమిని తరించాడు కష్ణజలల్లో రక్తపంకిలమయన ఖడ్గాలను పరిశుభ్రం చేసుకున్నాడు

అతడింకా దక్షిణాధికి వస్తున్నాడని వార్తలు తెచ్చారు మనవారు. అంటే మనకు ఆర్యరాజుల దాడి ఆరంభ మయిందనీకదా అర్థం" అంటూ వగర్చుతూ చెప్పింది పిచ్చలి.

ఆ మాటలు వింటూనే వసుహోమ విశాల సుందర నయనాలు మరింత విశాలం అయినాయి కింసుక పుష్పాలవలె అరుణారుణం అయినాయి ముఖం పూచిన తంగేడు వనంలా అయింది.

"ఏమేమీ! ఆర్యుడా! ఉత్తరాపధం నించి ఉరికి వచ్చినాడా! ఆర్య రాజుల ఆగడాలు అంతకంతకు అధికమవుతు న్నాయి. ఈ సారి ఆ రాజుకు బుద్ధి చెప్ప వలసిందే. చూడవలసిన పనులు చాలా ఉన్నాయి పద పద!"అంటూ తొందరించింది వసుహోమ.

పరుగు పరుగున వారు గణ ఆవాసానికి చేరుకున్నారు. అప్పటికే నాగులు గగ్గోలు పడిపోతున్నారు. పంటలు పండించు కుంటూ, వేటాడి క్షుత్తును చల్లార్చు

కుంటూ ప్రశాంత జీవనం సాధించే నాగులకు ఈ దురవస్థఏమి అని ఎవరికి వారే దురపిల్లుతున్నారు

వారందరినీ క్షణాలపై ఒకచోటికి సమీకరించింది వసుహోమ

"నాగజాతీయ సోదరులారా! యువతులారా! ఎందుకలాబెంబేలుపడిపోయినారు? ఒక్క ఆర్యరాజేమి మొత్తం ఆర్య లోకమే ఎత్తివచ్చినా త్రిప్పికొట్టగల చేవ ఈ నాగజాతికున్నది,

మీశక్తి సంపన్న మీకు తెలియదు ప్రతియువకుడు ఒక రుద్రమూర్తి. నాగ రక్తం పంచుకు పుట్టిన ప్రతి యువతీ ఒకభవానీ! మీరంతా నాగజాతీయులు తరతరాలుగా కాపాడుకుటూ నచ్చిన నాగజాతి స్వాతంత్ర పరిరక్షణకోసం. ఆయుధం చేపట్టండి

వన్యమృగాలను వధించినట్లుగానే ఆర్య సైన్యాలపై విరుచుకుపడండి నాగులు బుసకొడితే ఆర్యరాజుల ఊపిరులు ఆగిపోతాయి. ఈ దక్షిణాపథాన్ని పాతాళ లోకమనీ, కళింగనించి కడదాకాఉన్న నాగులు ఉరదపాములనీ గ్రంథాలలో అభివర్ణించుకొన్న ఆర్యుల ఆటకట్టించే సుముహూర్తం ఆసన్నమయింది.

సర్రున కత్తిదూసి రణక్షేత్రానికి సన్నద్ధులు కండి," అని ఉచ్చస్వరంతో పిలుపు యిచ్చింది వసుహోమ

అదివిన్న నాగులు విడిగాపడగవిప్పినాయి. కసితో ఖస్సుమని బుసకొట్టినాయి తోకమీదలేచి విలయనాట్యం ప్రారంభించినాయి

"ఔరౌరా! ఆర్యుడా! ఎంతతెగింపు నీకు! నాగుల పడగలపై పాదం మోపాలని ఉబలాట పడుతున్నావా? మృత్యువు కౌగిలిలో నీకు చిర విశ్రాంతి ప్రసాదించనిదే నాగులు నిద్రపోవు. కసిపట్టిన నాగుల కోరలకు నీ భవితవ్యం బలికాక తప్పదు" అంటూ ఆయుధాలు ధరించి బయలుదేరారు నాగజాతి యువతీయువకులు "ఆర్యుడా! నీవుసురు విశ్వాంతరాళంలో విలీనం చేస్తాను ఈఖడ్గంతో నీతల నరికి నాగులేరులో దొర్లిస్తాను అందాకా స్నానము, ఆహారము, నిద్రా వర్జిస్తాను ఇది నా ప్రతిజ్ఞ! ఈ ప్రతిజ్ఞ తీర్చలేకపోతే నేను ముచివిందనాగుని రక్తం పంచుకుపుట్టిన ముద్దుబిడ్డనుకాదు," అంటూ వీరాలాపం చేసింది వసుహోమ.

ఆమె మాటలు విని ఆనందాతిరేకంలో హర్షధ్వానాలు చేసారు నాగయువతీ యువకులు అనుకున్న సమయానికి వారిపై విరుచుకుపడ్డాడు ఆర్యరాజైన జాతవేదుడు.

నాగరక్తంతో నాగభూములు తడిసిముద్ద అయినాయి నాగులేరు నాగరక్తంతో ఎర్రఎర్రగా ప్రవహించసాగింది. దయా రహితంగా హింసామూర్తి అయినాడు జాతవేదుడు, నాగజాతిని సమూలంగా దహించివేయుట ప్రారంభించాడు. వార్తలు వింటున్న వసుహోమ అంతర్యం అగ్నిలా రగిలింది వారిగిపోతున్న వాక్కొక్కగణపతిని తలుచుకొని ఖేద పడిందామె నాగజాతీయులు నేలకొరిగిన కొలది విజృంభించినాడు జాతవీరుడు. అంతకు పూర్వమే అప్పుడప్పుడు దక్షిణాపథంమీద ఆర్యుల దండయాత్ర జరిగినాయి. దక్షిణపథంలో శాంతికాము

కులయిన ప్రజలు శ్రమతో వ్యయంతో వ్యయ ప్రయాసలకోర్చి నేర్చిన వ్యవసాయంతో సుసంపన్నంగా ఉండినారన్న వార్త అతనికి తెలిసింది

అందువల్ల అతడు మానవరక్తం రుచి మరిగిన పులిలా, ఆకలిగొన్న సింహంలా అయినాడు నాగ భూములు రుద్ర భూములుగా మారుతున్నవి నాగ జాతీయులు వేటలో, వ్యవసాయంలో నిపుణులు యుద్ధవిద్యలో శాంతి కాముకులకు ప్రత్యేకమయిన నైపుణ్యం ఉండదు.

ఆర్యులు యుద్ధ విద్యావిశారదులు. ఆల మందలు మేపుకుంటూ అందందు ఆవాసాలు ఏర్పరుచుకొంటూ ఉండిన వారికీ యుద్ధకళ అనివార్యంగా నేర్వ వలసిన విద్యఅయింది

అందువల్లవారు ఆరితేరినవారైనారు ఆర్యరాజు జాతవేదుడు నాగజాతీయులను నలినలి చేస్తున్నాడు నాగజాతికి నీరసమయిన ఆలోచనలు ఆవహించినాయి తానింకా జాప్యంచేస్తే పరాజయమేకాదు పలాయనంకూడా తప్పనిసరియైయే దుర్దశ ఎదురయింది,

వొకవేళ అటువంటిస్థితి సంభవమయితే స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలకు ముప్పువాటిల్లటమేకాక తాను చేసిన శపథం మట్టిలో కలుస్తుంది. నాగజాతీయుల చరిత్రపుటలు పిరికి మందు తిన్నవారన్న అపప్రథతో మలినమవుతాయి

అలాకావటానికి తానే కారకురాలవుతుంది, నాగులేటితీరంలో నాగులగణులకునాయకుడయిన ముచివిందుని తనూభవఅయివుండి ఇటువంటి అవమానానికి తానుగురికావటం ఎంత బాధాకరం!

రణక్షేత్రంలో ఆర్యుల తలల్ని కందుకాల్లా దొర్లిస్తూనే ఆలోచించి వొక నిర్ణయానికొచ్చేసింది వసుహోమ,

జాత వేదుని పోలకువ తెలుసుకునేందుకు పౌలికలను అంతా కలయ చూచిందామె యుద్ధతంత్రజ్ఞుడయిన జాతవేదుడు రథంపై అధిరోహించి వచ్చినాడు. నలుగురు ఛత్ర రక్షకులున్నారు అశ్వ రక్షకులున్నారు.

కొందరు కేతనానికి కైవారం చేస్తున్నారు

వీరుకాక అతని రథాన్ని పరివేష్టించి మరికొందరు సైనికులున్నారు. కోట చుట్టూ ఉండే ప్రాకారాలు, ఆ వెలుపల అగడ్తలు, కోటను రక్షించే పద్ధతిలో సైనికులు అతని రథాన్ని కంటికిరెప్పలా కాచుకుంటున్నారు.

అతడు రక్షణ వలయంలో తానుండి పాదచారులతో యుద్ధరంగానికి వచ్చిన నాగ ప్రజలపై తీక్షణ మయిన తూణీరాలను వర్షిస్తున్నాడు ఆ దృశ్యాన్ని చూచి వికల మనస్క అయిందామె ఒక్కొక్క క్షణమూ గడిచిపోతూ ఉంటే ఒక్కొక్క నాగ సోదరుని శిరస్సు తెగి కందుకంలా నేల మీదికి దొర్లి పడుతోంది సోదర రక్తాన్ని చూచి విచలిత అయిన వసుహోమ నేత్రాలు విశాలమయినాయి. కనులు ఎర్రగా జీరలు వారినాయి.

పగపట్టిన కోడె|త్రాచులా చు|రుసన చూచిందామె.

హయ హేషలు విన్పిస్తూ తన అశ్వం ముందుకు దూకింది

అందరూ చూస్తూ ఉండగానే శరవేగంతో దూసుకు వచ్చింది |ప్రాకారాల వలె నిలిచిన సైనికుల రక్షణవలయాలను |బద్దలు కొట్టుకుని రధాన్ని సమీపించింది అనుకోని ఈ సంఘటనకు సర్వులూ నిశ్చేష్టులయినారు మెరుపు మెరిసిందో లేదో వెనువెంట పిడుగు దూసుకు వచ్చినట్లు రాజుని సమీపించింది వసుహోమ చ|క్రరక్షకులు చకచ్చకితుల యి నా రు కేతనానికి కైవారం చేస్తున్న వా రు కలతపడినారు. అశ్వరక్షకులు అ|ప్రతిభులయినారు.

అందరూ ఆశ్చర్యనించి తేరుకునేలోగానే గురికి లంఘించు సింహం లా రా జు మీదకి లఘించిందామె. అశ్వంపైని చిలేచిన పాదాలను రథం మీద మోపింది రాజు రణ శంఖాన్ని పూరించనే లేదు మార్గాణాలను సంధించనే లేదు ఒర నుండి స|రుస ఖడ్గాన్ని దూయనేలేదు. అతని తల నేలమీదకి దొర్లి పడిపోయింది రక్తధారలు విరచిమ్మినాయి తనువు ఒంగి పోయింది.

అర్య రాజు |బతుకుతో పాటు అతని దురాశకూడ అంతటితో అసాంతమయి పోయింది.

సైనికలోకంలో హాహా కారాలు చెలరేగినాయి. |ప్రత్యర్థి అయిన ఒక నాగవనిత చేసిన ఈ సాహసం ఆర్యులను ఆశ్చర్యంతో తలమునక వేయించింది

వారు తేరుకుని ధనుర్బాణాలు సంధించారు

అప్పటికే వసుహోమ నేలమీదికి ఉరికింది ఆర్యరాజు తలను వామ హస్తంలో యిరికించుకుని నాగుబేరు వైపుగా దౌడు తీయటం |ప్రారంభించింది

ఆర్యులు ఆమెను గుర్తించి కసికసిగా కత్తులు విసిరారు చువ్వీటెలను సువ్వు సువ్వున ఆమె శరీరం నిండా |గుచ్చారు ములుకు బాణాలతో శరీరాన్ని చిల్లులు పొడిచినారు

అయినా ఆమె ఆత్మ చైతన్యంతో పరుగు తీసింది సంకల్ప శక్తులను సమీకరించుకుని సలిల ధారల్లో కాలు మోపింది నాగు రు నిండుగా నవ్వింది గుం|డాళ్ళను దొర్లిస్తు గల గల జాలు వారింది తన ముద్దుబిడ్డ అయిన వసు హో మ ను సాదరంగా ఆహ్వానించి తనలో కలుపుకుంది

అతని రక్తంలో తడిపిన ఖడ్గాన్ని నాగు బేరులో ముంచి, ఆర్యరాజు శిరస్సును సెలయేటికి సమర్పించుకుందామె.

వెను వెంటనే నాగయువతి శరీరం చైతన్య రహితమై సలిల ధారలోకి ఒరిగిపోయింది స్వజాతి జనుల |శేయః కా మ న తో లక్ష్యాన్ని సాధించి తనువు చా లిం చి న వసుహోమను కౌగలించుకుని త న లో యిముడ్చుకుంది నాగుబేరు

నాయకుడు కానరాక పోవటం నించి అంతటితో ఆర్యసేనలు తెల్లముఖాంతో తిరుగు ముఖం పట్టినాయి

• • •